NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | శుక్రవారం 30 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

నామినేటెడ్ పదవుల పందేరం

ఘరా..

రైతుల సంఘంలో రాజకీయ జోక్యమా..?

సహకార సంఘాల్లో రాజకీయ నాయకుల జోస్యం..?

అట కెక్కిన పాత నిబంధన

రైతుల కోసం రైతుల సంఘం బలోపేతం దిగాలు..?

ఈ వ్యవస్థలో కూడా నామినేటెడ్ పదవులా....?

3

గిరిజనులు తమ హక్కులు,చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) గిరిజనులు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు. గురువారం రామారెడ్డి మండలంలోని జగదాంబ తండాలో ఉన్న సేవాలాల్ ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు

అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

యాసంగిలో వరి సాగు వద్దని రైతులకు హితవు

మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులకు రూ. 42 కోట్లు కేటాయించామని వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : ఎల్ నినో ప్రభావంతో విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే వేసవి సీజన్ ముగిసే వరకు కూడా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి హాబిటేషన్ కు రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ముందస్తుగానే సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నామని అన్నారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంటకు సాగు

జిల్లాలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని, ప్రజలకు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 14 జిల్లాల్లో కామారెడ్డి 12వ జిల్లాగా నిలిచిందని తెలిపారు. సాధారణ ఆధార్ కేంద్రాలతో పోలిస్తే ఈ కేంద్రంలో మరిన్ని ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. ఆధార్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, నిలిపివేయబడిన ఆధార్ నంబర్లకు సంబంధించిన సమస్యల పరిష్కార ప్రక్రియ వంటి సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని

జిల్లాలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని, ప్రజలకు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 14 జిల్లాల్లో కామారెడ్డి 12వ

జిల్లాగా నిలిచిందని తెలిపారు. సాధారణ ఆధార్ కేంద్రాలతో పోలిస్తే ఈ కేంద్రంలో మరిన్ని ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. ఆధార్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, నిలిపివేయబడిన ఆధార్ నంబర్లకు సంబంధించిన సమస్యల పరిష్కార ప్రక్రియ వంటి సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. గతంలో ఆధార్‌కు సంబంధించిన కొన్ని ప్రత్యేక సేవలు పొందేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా ఆధార్ సేవలు అందించేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ తరఫున ప్రత్యేక అధికారి కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్సీబా రాణి, ఈడియం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

గిరిజనులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) గిరిజనులు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు. గురువారం రామారెడ్డి మండలంలోని జగదాంబ తండాలో ఉన్న సేవాలాల్ ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం స్కూల్ తండాలో పర్యటించి, స్థానిక గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనులు తమ హక్కులు, చట్టాలు, న్యాయపరమైన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకొని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చట్టపరమైన మార్గాలను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించి, చట్టప్రకారం న్యాయం పొందాలని సూచించారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి చట్టాలపై

అవగాహన ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలపై ఆరా

అనంతరం స్కూల్ తండాలోని పాఠశాలను సందర్శించిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, పాఠశాలలో వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులు గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించి, వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ ఉమలత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, సంబంధిత జిల్లా అధికారులు, సర్పంచులు, స్థానిక గిరిజనులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

ఏపీ ఎం ప్రసాద్.

సదాశివనగర్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం మండల మహిళా సమైక్య సమావేశం స్థానిక రైతు వేదికలో గురువారం బాలంబాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వడ్డీ లేని రుణాలు బ్యాంకుల నుండి తీసుకొని వడ్డీ రాయితీ పొందాలని సూచించారు. ఇంకుబేటర్ పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేసి చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. మండల సమైక్య నుండి సిఐఎఫ్ కింద గ్రామ సంఘాలు రుణాలు తీసుకొని ఆదాయ అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రతి గ్రామ సంఘం లాభాల బాటలోనికి తీసుకురావాలని మహిళలకు సూచించారు. మహిళలు ఈ కేవైసీ తప్పనిసరి చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు బాలంబాయి. కోశాధికారి స్వరూప. మహిళా సంఘాల ప్రతినిధులు. సీసీలు అంజా గౌడ్. అంజయ్య. భూమయ్య. నరేందర్ రెడ్డి. శ్రీనివాస్. అకౌంటెంట్ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

విజన్ రూరల్ సొసైటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్

ఎల్లారెడ్డి, అక్టోబర్ -29(ప్రజా జ్యోతి) యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజన్ రూరల్ సొసైటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు.గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్లో నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల సేవించడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని, శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కుటుంబంలో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంగీత మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట గాంధీ, ఉపాధ్యాయులు జహంగీర్, రాజశేఖర్, ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, బలవంతరావు, విద్యారమణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని నాగారం స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాలు కామారెడ్డి, నిజామాబాద్‌సెలక్షన్ లో రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ అన్నారంవిద్యార్థులు అండర్ 14 గర్ల్స్ విభాగంలో ముగ్గురు ఎంపిక కావడం జరిగింది.బి. నిహారిక,వైష్ణవి, పల్లవి,అండర్ 14 బాయ్స్ విభాగంలోబి.ముఖేష్ ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 29 నుండి 31 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు.గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్,ఉపసర్పంచ్ దయానంద్,ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ చంద్రయ్య (చందు)ఉపాధ్యాయులు ఎంపికైన క్రీడాకారులను అభినందించడం జరిగింది.

పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

అడ్లూర్ ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి

సదాశివనగర్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి టి. నాగరాణి. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలలపై లైంగిక నేరాల నివారణ, గుడ్ టచ్–-బ్యాడ్ టచ్ మధ్య తేడాలు, అపరిచితులు లేదా ఇతర వ్యక్తుల నుంచి ఎదురయ్యే అనుచిత ప్రవర్తన పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం గురించి వివరించారు. ఏదైనా అనుచిత సంఘటన ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బాక శంకర్. రాములు, శ్రీనివాస్, శశిరేఖ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంకరి లావణ్య. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చెన్నారెడ్డి. పారా లీగల్ వాలంటీర్లు విజయ్ కుమార్. షేక్ అలీముద్దీన్. అబ్దుల్ లతీఫ్. తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) గాంధారి మండలంలో పర్యటించిన షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్గాంధారి గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు.గురువారం గాంధారి మండలంలో పర్యటించిన ఆయన సేవాలాల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లోని సమస్యలు, తండాల అభివృద్ధి, గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం వివిధ తండాల్లో పర్యటించి, స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, డీపీఓ మురళి, సీఈఓ చందర్ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సురక్షిత్ ప్లస్ దిశగా కామారెడ్డి జిల్లా

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) హెచ్ఐవి/ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ"మొబిలైజేషన్ ఎయిడ్స్ రక్ష కార్యక్రమాన్ని ఫిబ్రవరి 2026 లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 1 ఫస్ట్ 95, 2సెకండ్ 95, 3 థర్డ్ 95 టార్గెట్గా, నిర్ణయించడం జరిగింది. ఇందులో మొదటి 95 ఎవరైతే హెచ్ఐవి సోకిన వారు ఉంటారు వారికి వారి స్థితిని తెలియజేసేలా చేయడం.రెండవ 95 ఎవరైతే తెలిసినవారు ఉంటారో వారికి చికిత్స అందించడం. మూడవ 95 మందులు వాడే వారిలో 95 శాతం మందికి వైరల్ లోడు తగ్గించడం. పై వాటిలో ఇచ్చిన టార్గెట్లను సాధించి ప్రస్తుతం కామారెడ్డి జిల్లా అక్టోబర్ నెలలో సురక్షిత్ జిల్లాగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సమస్త డైరెక్టర్ ఆఫ్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలియజేస్తూ ప్రశంస పత్రంను పంపించడం జరిగింది. అలాగే జిల్లా వైద్యాధికారి డా . వెంకటి కలెక్టర్ ని సన్మానించడం జరిగింది. అలాగే కలెక్టర్ జిల్లా ఎయిడ్స్ నియంత్ర సిబ్బందిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి డిసెంబర్ ఒకటో తేదీ వరకు కామారెడ్డి జిల్లాలో సురక్షిత ప్లస్ జిల్లాగా మార్చాలని దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్ , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్, డిపిఎం సుధాకర్, జిల్లా సహాయోగి శేషాద్రి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు నూతన చైర్మన్, సభ్యులను నియమించాలి

అబ్బనమైన చిన్న పోచయ్య హోళియదాసరి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ పదవీకాలం 03.10.2026న ముగిసిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, చైర్మన్‌తో పాటు సభ్యులను నియమించాలని హోళియదాసరి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నూతన కమిషన్ చైర్మన్‌గా ఉన్నత విద్యావంతులు, చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగిన విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి లేదా జిల్లా న్యాయమూర్తిని నియమించాలని కోరింది. అదేవిధంగా, ఎస్సీ 59 కులాల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, చట్టపరమైన పరిజ్ఞానం మరియు అన్ని రంగాల్లో అనుభవం కలిగిన వ్యక్తులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.కమిషన్ సభ్యుల నియామకంలో 57 ఎస్సీ ఉపకులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, 57 ఎస్సీ ల అన్ని ఉపకులాలకు సమాన న్యాయం జరిగేలా చట్టపరమైన అవగాహన, సామాజిక సమస్యలపై అనుభవం కలిగిన వ్యక్తులను సభ్యులుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.అలాగే, దళితుల ఆత్మగౌరవం కోసం పోరాడిన ఉద్యమకారులు, దళిత మహనీయుల సేవలను భావితరాలకు తెలియజేసే విధంగా హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ నెక్లెస్ రోడ్డులో వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు, 57 అన్ని ఉపకులాలకు సమాన న్యాయం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని హోళియదాసరి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరింది.అబ్బనమైన చిన్న పోచయ్య హోళియదాసరి
జిల్లా అధ్యక్షులు హోళియదాసరి హక్కుల పోరాట సమితి తెలిపారు.

సహకార సంఘాల్లో రాజకీయ నాయకుల జోస్యం..?
అట కెక్కిన పాత నిబంధన
రైతుల కోసం రైతుల సంఘం బలోపేతం దిగాలు..?
ఈ వ్యవస్థలో కూడా నామినేటెడ్ పదవులా....?

నామినేటెడ్ పదవుల పందేరం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) ప్రజా శ్రేయస్సు కోరి రైతు రాజ్యం మహాబలమైనది దేశానికి వెన్నుముక రైతన్న.. అన్నం పెట్టేది రైతు శ్రమతో కూర్చిన పెట్టుబడితో సమతూలీన సమకాలిన ప్రయోజనమే..ఈరోజులో అన్నం పెట్టే రైతన్న అలాంటిది రైతు సంక్షేమం కోసం రైతు బలోపేతం కోసం రైతు సంఘం అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాల నుండి సంఘటితంగా ఏర్పడిన ఆ యొక్క సంఘం రోజురోజుకు దిన దినంగా అభివృద్ధి చెందిన సందర్భం అలాంటిది ఇందులోను రాజకీయం ప్రభుత్వాలు తల దూర్చడం ఎంత వరకు సమంజసం అని రైతులు ఆపోతున్నారు. ఈ యొక్క సంఘానికి రైతు తన మెంబర్షిప్ వాటా.. ఎంతో కొంత మొత్తం జమచేసి సంఘబలోపేతానికి కృషి చేస్తాడు అలాంటి రైతు ఈరోజు తమ ఓటు హక్కును కోల్పోయిన సందర్భం. ఆ యొక్క సంఘ సంక్షేమానికి బలోపేతం చేయడానికి తాను ఎన్నుకునే డైరెక్టర్ తన చేతిలో లేకుండా చేజారిపోయిందని దిగులు చెందుతున్న రైతాంగం. ఒకప్పుడు రైతులు సహకార సంఘంలో ఓటు హక్కు ఉంది అని గర్వంగా చెప్పుకునేవారు అలాంటిది ఓటు హక్కు కలిగి ఉండి కూడా ఓటు హక్కు లేకపోయినా ఆ యొక్క సంఘంలో గుర్తింపు విలువ లేదా అని రైతులు దిగాలు చదువుతున్నారు. వాస్తవంగా సహకార ఎన్నికలు అనగానే రైతుల కు వచ్చే ఉత్సాహం అంతా ఇంతా కాదు చెప్పలేని సంతోషం ఆ యొక్క రైతు సంఘంలోని సభ్యుడు మెంబర్ డైరెక్టర్ పదవికి ఎన్నికలలో నిలబడి రైతుల సంక్షేమం కోసం పనిచేస్తానని రైతుల చుట్టూ తిరిగి వారి ఓటు సంపాదించుకునే దిశలో రైతుని అందలెక్కించడం అనే విషయం ఒకప్పుడు జరుగుతున్న విషయం, ప్రస్తుతం ఈ యొక్క తెలంగాణ గవర్నమెంట్ కాంగ్రెస్ హయాంలో ఈ యొక్క రైతులను పక్కనపెట్టి నామినేటెడ్ పోస్టుల తరహాలో ప్రభుత్వమే డైరెక్టర్లను చైర్మన్ లను నియమించడం రైతులలో అసంతృప్తినిలో ఉన్నారు అని చెప్పవచ్చు.? రైతులు, స్థానిక సంస్థల సంక్షేమం కోసం ఏర్పడిన సహకార వ్యవస్థలో ప్రభుత్వాలు, రాజకీయ ప్రమేయం పెరగడంపై సానుకూల (ప్రయోజనాలు) మరియు ప్రతికూల (సవాళ్లు) కోణాలు, సహకార వ్యవస్థలో రాజకీయ నీడ ఓట్ల రాజకీయం వర్సెస్ రైతు సంక్షేమం డైరెక్టర్లు, చైర్మన్ల ఎంపికలో ప్రభుత్వ జోక్యం ప్రాథమిక సూత్రాలకు తిలోదకాలు? నామినేటెడ్ పద్ధతిపై భిన్నాభిప్రాయాలు పాలనలో ? ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘనా? అర్థం కాని రైతాంగం.? ప్రభుత్వ జోక్యం / నామినేషన్ వల్ల కలిగే సానుకూల కోణాలు పాలనా స్థిరత్వం ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైనప్పుడు లేదా వివాదాల్లో చిక్కుకున్నప్పుడు, ప్రభుత్వం నేరుగా డైరెక్టర్లను/చైర్మన్లను తాత్కాలికంగా నియమించడం వల్ల పాలన స్తంభించకుండా ఉంటుంది. అలాంటిది నేరుగా వారి ప్రగతి పాలన ప్రభుత్వ పథకాల వేగవంతమైన అమలు ప్రభుత్వానికి అనుకూల మైన పాలకవర్గం ఉండటం వల్ల సబ్సిడీ విత్తనాలు, ఎరువుల పంపిణీ, రుణాలు వంటి సంక్షేమ పథకాలు వేగంగా క్షేత్రస్థాయికి చేరుతాయి. ఎన్నికల వ్యయం ఆదా తరచుగా జరిగే సహకార సంఘాల ఎన్నికల వల్ల అయ్యే భారీ ఖర్చు, సమయం ఆదా అవుతాయి. కానీ రైతుకు నిరాశ మిగులుతుంది. రైతుల సంఘంలో ప్రభుత్వ జోక్యం వల్ల కలిగే ప్రతికూల కోణాలు, వివాదాలు ప్రజాస్వామ్య సూత్రాలకు విఘాతం సహకార సూత్రాల ప్రకారం "స్వచ్ఛంద సభ్యత్వం, సభ్యుల ప్రజాస్వామ్య నియంత్రణ" ఉండాలి. నియామకాల వల్ల సభ్యుల ఓటు హక్కు, స్వేచ్ఛ దెబ్బతింటాయి. రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్పు అర్హత, రైతు సమస్యలపై పట్టు ఉన్నవారి కంటే పార్టీ కార్యకర్తలు, రాజకీయనా యకులకు పదవులు కట్టబెట్టే అవకాశం పెరుగుతుంది. పక్షపాతం మరియు అధికారంలో ఉన్న పార్టీకి చెందిన వారికి మాత్రమే ప్రాధాన్యం దక్కడం, నిజమైన రైతులకు రుణాలు లేదా సదుపాయాలు అందకపోవడం వంటి సమస్యలు వస్తాయి రావచ్చు?,జవాబుదారీతనం తగ్గడం నామినేటెడ్ చైర్మన్లు/డైరెక్టర్లు తమను ఎన్నుకున్న రైతులకు కాకుండా, తమను నియమించిన రాజకీయ నాయకులకే జవాబుదారీగా ఉంటారు అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వయం ప్రతిపత్తిని కాపాడటం లో సహకార సంఘాలు రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా రైతుల, సభ్యుల ఆర్థికాభివృద్ధికి సాధనాలుగా పనిచేయాలి.సకాలంలో ఎన్నికలు నామినేటెడ్ పాలకవర్గాల కాలాన్ని పరిమితం చేసి, రాజ్యాంగ నిబంధనల ప్రకారం సకాలంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం శ్రేయస్కరం అనే విషయం మేధావి రైతు వర్గం భావిస్తోంది.

రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు టెక్నికల్ అఫీషియల్

కె. చంద్రయ్య ఫిజికల్ డైరెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)70 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ ఈనెల 29 నుంచి 31 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు అన్నారం ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కే. చంద్రయ్య టెక్నికల్ అఫీషియల్ గా ఎంపిక అయ్యారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ , అదేవిధంగా జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీధర్, గ్రామ పెద్దలు అభినందించారు.

జలసిరి పనులను వేగవంతం చేయాలని డిఎల్ పివో ఆదేశం

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 29 లింగంపేట మండలంలోని పలు గ్రామాలలో శెట్పల్లి, కోర్పోల్, లింగంపల్లి గ్రామాలలో గల జలసిరి పనులను మరియు పంచాయతీ రికార్డులను డిఎల్పివో శ్రీనివాస్ పరిశీలించారు, అనంతరం పరిశుద్ధ పనులను పర్యవేక్షించారు జలసిరి పనులను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు

ప్రజా జ్యోతి,లింగంపేట అక్టోబర్ 29 లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాగూర్ గురువారం సందర్శించారు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమాబిందును అడిగి తెలుసుకున్నారు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు ఎల్సిడిసి, టీబిల పై కొనసాగుతున్న సర్వేల వివరాలపై ఆరా తీశారు దీంట్లో పిహెచ్సి సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ కృషి

కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, గిరిజనుల సమస్యల పరిష్కారానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ అంకితభావంతో కృషి చేస్తోందని కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, కమిషన్ ద్వారా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గాంధారి, రామారెడ్డి మండలాల్లోని గిరిజన తండాలను సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించడంతోపాటు, ఇంకా కల్పించాల్సిన సదుపాయాల గురించి ఆరా తీశారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమం, గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, రహదారులు--భవనాలు, అటవీ, రెవెన్యూ, విద్య, వ్యవసాయం, మున్సిపల్ పరిపాలన, ఎక్సైజ్, పోలీసు తదితర శాఖలకు సంబంధించిన సమస్యలను సమీక్షించారు. గిరిజనుల నుంచి నేరుగా వివరాలు సేకరించి, వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన గిరిజనులకు పక్కా ఇళ్లను జాప్యం లేకుండా మంజూరు చేయాలి. అవసరమైన విద్యుత్ కనెక్షన్లు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలు, తండాల్లో రక్షిత తాగునీటి సదుపాయం లేని ప్రాంతాలను గుర్తించి, జల్ జీవన్ మిషన్ కింద అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేశారు. గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం ముందుగా స్థానిక అధికారులను సంప్రదించాలని, ప్రజావాణి వంటి ఫిర్యాదుల పరిష్కార వేదికల ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని హుస్సేన్ నాయక్ సూచించారు. అక్కడ పరిష్కారం లభించని పక్షంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ను ఆశ్రయించవచ్చని తెలిపారు. కమిషన్కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కార పోర్టల్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని వివరించారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి కమిషన్ ద్వారా ఉచితంగా, వేగవంతమైన విధానంలో చర్యలు తీసుకునే అవకాశం ఉందని, అయితే ఈ విషయంపై చాలామందికి తగిన అవగాహన లేదని పేర్కొన్నారు. గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కమిషన్ విధులు, ఫిర్యాదుల నమోదు ప్రక్రియ, గిరిజనులకు అందుబాటులో ఉన్న హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా అటవీ అధికారి సూరజ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పోలీసు ఉపాధిక్షులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేత్ బచావో అభియాన్‌లో భాగంగా ఆరుతడి పంటలపై రైతులు ఆసక్తి కనపర్చాలి.

ఇందల్వాయి అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి, వెంగళ్పాడ్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో కేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం ఆయా గ్రామాలలో రైతులకు పంటల మార్పిడిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున వరి సాగును పూర్తిగా నివారించి, జొన్న, మినుము, పెసర, శనగ, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు రామకాంత్, మనోజ్, సిర్నాపల్లి సర్పంచ్ పొగుల అనిత సాయికృష్ణ, ఉపసర్పంచ్ సుదర్శన్, వెంగళ్పాడ్ సర్పంచ్ మీన గంగాధర్, ఉపసర్పంచ్ మహిపాల్ నాయక్, నల్లవెల్లి సింగిల్ విండో చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, గంగారెడ్డి, ఎల్ఐసి గంగాధర్, సరస్వతి, మాజీ సర్పంచ్ రాయసింగ్ మరియు రైతులు పాల్గొన్నారు.

చిన్నమల్లారెడ్డిలో ఎస్‌జీఎఫ్ ఖో-ఖో ఎంపికలు

హాజరైన 400 మంది క్రీడాకారులు
.. బాలబాలికల ప్రతిభకు పరీక్ష

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జోన్ స్థాయి ఎస్జీఎఫ్ ఖో-ఖో అండర్-14, అండర్-17 బాలబాలికల ఎంపిక పోటీలు గురువారం చిన్నమల్లారెడ్డి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు సుమారు 400 మంది క్రీడాకారులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శివరాజ్, ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షులు నోముల మధుసూదన్ రెడ్డి, మాజీ ఎస్జీఎఫ్ కార్యదర్శి హీరాలాల్, పీఆర్టీయూ అధ్యక్షులు రమణ పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు తుమ్మ రమేష్, లక్ష్మణ, విజయ్ కుమార్‌తో పాటు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు హాజరై ఎంపిక పోటీల నిర్వహణలో పాల్గొన్నారు. క్రీడాకారుల నైపుణ్యం, ఆటతీరు ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడం ఈ ఎంపికల ప్రధాన

డ్రైవర్‌కు ఫిట్స్.. అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ముగ్గురు ప్రయాణికులకు గాయాలు.

. బాధితుల్లో సార్ల అర్చన, బుజ్జి

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో గురువారం డ్రైవర్‌కు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. రామారెడ్డి బైపాస్ బ్రిడ్జి దాటి గెలాక్సీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిలో గర్గుల్ గ్రామానికి చెందిన సార్ల అర్చన (19), బుజ్జి (40) ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

నీటి సంరక్షణ మనందరి బాధ్యత -- ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్

ఇందల్వాయి(ప్రజా జ్యోతి) అక్టోబర్ 29: ఇందల్వాయి మండల కేంద్రంలోని.ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీటి సమస్యలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్ సూచించారు. భూగర్భ జలాలను కాపాడుకోవడం, నీటిని పొదుపుగా వినియోగించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.కొత్త బోర్‌వెల్లు వేయాలంటే సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అనుమతి లేకుండా బోర్లు వేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వ్యవసాయంలో బిందు సేద్య పద్ధతిని వినియోగించడం ద్వారా నీటి వృథాను అరికట్టవచ్చని సూచించారు. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ వినియోగించాలని అన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల మట్టం పెరిగేందుకు దోహదపడుతుందని వివరించారు. భవిష్యత్తులో నీటి కొరతను నివారించాలంటే ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నీటి వనరులను సంరక్షించాలని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ బట్ కోరారు.

తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

కల్వర్టు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

వాహనాల వేగ నియంత్రణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి నీ అకస్మాత్తుగా తనిఖీ చేసిన నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జాతీయ రహదారి నంబర్ 44 పై ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్.,లి గారు గురువారం క్షుణ్ణంగా పరిశీలించారు. అదే ప్రాంతంలో కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను తనిఖీ చేసి , ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రమాదాలు తరచుగా జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ గారు , నేషనల్ హైవే మేనేజర్ (టెక్) రంగారావు , హైవే కాంట్రాక్టర్ బాల్ రెడ్డితో మాట్లాడి కల్వర్టు నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే , జాతీయ రహదారిపై వాహనదారులు వేగాన్ని నియంత్రించుకునేలా తగిన ప్రదేశాల్లో స్పష్టమైన సూచిక బోర్డులు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లోనూ వాహనదారులకు ప్రమాదకర ప్రాంతాలు ముందుగానే కనిపించేలా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. టోల్ ప్లాజా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ , రహదారిపై ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖతో పాటు జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ , కాంట్రాక్టర్లు , టోల్ ప్లాజా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ , నేషనల్ హైవే మేనేజర్ రంగారావు , హైవే కాంట్రాక్టర్ శ్రీ బాల్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మలేష్ , డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్కై. వినోద్ , ఇందల్వాయి ఎస్ఐ శ్రీమతి సుమలత , చంద్రయన్ పల్లి సర్పంచ్ రఘు , టోల్ ప్లాజా సిబ్బంది , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గంలో నడిస్తే ముక్తి తప్పకుండా లభిస్తుంది

మెట్టు లక్ష్మణ్

బాల్కొండ,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 29: బాల్కొండ మండల కేంద్రంలోని ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని నడిచినటో వారికి తప్పకుండా ముక్తి లభిస్తుందని బాల్కొండ లోని శబరి మాత ఆశ్రమ నిర్వాహకులు మెట్టు లక్ష్మణ్ అన్నారు.గురువారం రోజు బాల్కొండ లో శబరి మాత ఆలయం వద్దకు భక్తులు ఆదిలాబాద్,నిజామాబాదు మరియు కరీంనగర్ నుండి శబరి మాత రథ యాత్ర లో భాగంగా బాల్కొండ మండల కేంద్రంలోని శబరి మాత రథాన్ని పలు వీధుల్లో ఊరేగిస్తూ భజనలు కీర్తనలు చేసారు.దీంతో బాల్కొండ లోని శబరిమాత భక్తులు కూడా శబరి మాత రథం వెంట ఉంటూ భజన సంకీర్తనలతో ఆటపాటలతో ఊరేగించారు.

పీఎంశ్రీ పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు.

కోటగిరి, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి.కోటగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫోక్స్ చట్టంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ వ్యవస్థ అధికార సంఘం నిజామాబాద్, మరియు మండల న్యాయ్య వ్యవస్థ అధికార సంఘం బోధన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కు గౌరవనీయ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి ఆదేశాల మేరకు పీ ఎం జడ్పీహెచ్ఎస్ కోటగిరి పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పోక్సో (లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ) చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. గౌరవనీయ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, ఇ. సాయి శివ , ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు , పి.పి., అడిషనల్ జిల్లా ఙ సెషన్స్ కోర్టు, బోధన్ - శ్రీ గంగా రెడ్డి, ఏసీపీ, సీనియర్ సివిల్ కోర్టు, బోదన్ మరియు ఏ జి ఎం, బోధన్- బి. రవీందర్, ఎస్.ఐ. శ్రీనివాస్ రావు, ఎస్.ఐ. శ్రీనివాస్ యాదవ్ కోటగిరి న్యాయవాదులు - పి. సోమరాజ్ , సాయిలు నాయక్ , శైలజ , అజయ్ కుమార్ , శ్రీమతి కళ్యాణి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవ జడ్జి గారు మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక వేధింపుల నుండి పిల్లలను ఎలా కాపాడుకోవాలి, పోక్సో చట్టంలో ఉన్న శిక్షలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరంగా తెలిపారు.ట్రాఫిక్ విద్య లో భాగంగా ట్రాఫిక్ రూల్స్ , మైనర్ బైక్ రైడింగ్, విద్యార్థులకు ఏదైనా సమస్య ఎదురైతే నిర్భయంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పోలీసులకు చెప్పాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, పిల్లల హక్కుల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎం ఆర్ సి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాపై వివాదం

మా ప్రమేయం లేకుండానే ప్రతిపాదనలు పంపారు..

జాబితాపై ఉన్న సంతకాలు మావి కావు!

పది రోజులైనా చర్యలు తీసుకోలేదని గ్రామస్థుల ఆవేదన

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా ప్రతిపాదనల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఇందిరమ్మ కమిటీ సభ్యులందరికీ సమాచారం ఇవ్వకుండా, వారి ప్రమేయం లేకుండానే ఏడుగురు లబ్ధిదారులతో కూడిన జాబితాను ప్రతిపాదించారని పలువురు కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, జాబితాపై ఉన్న సంతకాలు తమవి కావని వారు స్పష్టం చేయడంతో ఈ వ్యవహారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

సమాచారం ఇవ్వకుండానే జాబితా ప్రతిపాదనలు?

ఈ నెల 16వ తేదీన ఇందిరమ్మ కమిటీ సమావేశం నిర్వహించినట్లు పేర్కొంటూ, కమిటీలోని మొదటి సభ్యుడైన భూమాని బాలరాజు మిగతా సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే ఏడుగురు లబ్ధిదారులతో కూడిన జాబితా ప్రతిపాదనలను పంపినట్లు కమిటీ సభ్యులు ఆరోపించారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వ సలహాదారు ఆమోదం కోసం ఎండార్స్‌మెంట్ చేయించినట్లు పేర్కొన్నారు. అయితే, సమావేశం గురించి తమకు సమాచారం ఇవ్వలేదని, లబ్ధిదారుల ఎంపికపై తమ అభిప్రాయాలను తీసుకోలేదని సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

జాబితాపై సంతకాలు మావి కావు

లబ్ధిదారుల జాబితాపై ఉన్న సంతకాలు తాము చేసినవి కావని ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంధి నారాయణరెడ్డి, సంఘీ రవి, కోరందా లక్ష్మి, దొంతుల రేణుక పేర్కొన్నట్లు సమాచారం. సంబంధిత ప్రతిపాదనలపై తాము సంతకాలు చేయలేదని, తమ పేర్లతో ఉన్న సంతకాల వాస్తవికతపై విచారణ జరపాలని వారు కోరుతున్నారు. కమిటీ సభ్యులందరి అంగీకారం, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా జాబితా ప్రతిపాదనలు పంపడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే, సంతకాల విషయంలో వచ్చిన ఆరోపణలపై అధికారిక విచారణ ద్వారా వాస్తవాలు నిర్ధారించాల్సి ఉంది.

ఎంపీడీవో సమక్షంలో సమావేశం

ఈ వ్యవహారంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెప్సీబా రాణి సమక్షంలో సమావేశం నిర్వహించగా, కమిటీ సభ్యులు తమ అభ్యంతరాలను వెల్లడించినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం జరిగినప్పటికీ, సమస్యపై తుది నిర్ణయం వెలువడలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

పది రోజులైనా స్పందనేది?

ఈ వివాదం వెలుగులోకి వచ్చి సుమారు పది రోజులు గడుస్తున్నప్పటికీ, సంబంధిత ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, స్పష్టమైన నిర్ణయం ప్రకటించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు న్యాయం జరగాలంటే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని వారు కోరుతున్నారు.కమిటీ సభ్యులందరికీ సమావేశాల సమాచారం అందించడం, వారి అభిప్రాయాలను నమోదు చేయడం, జాబితాపై ఉన్న సంతకాల వాస్తవికతను నిర్ధారించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణల్లోని వాస్తవాలను వెలికితీసి, నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి వివాదానికి ముగింపు పలుకుతారా? లేక సమస్య మరింత కాలం కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

ప్రశస్త యాప్‌పై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 29: జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం కమ్మర్‌పల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశస్త యాప్ ద్వారా విద్యార్థుల గుర్తింపు, నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి, వారి వివరాలను ప్రశస్త యాప్‌లో నమోదు చేసే విధానంపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వనరుల వ్యక్తులుగా కమ్మర్‌పల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆది నాగలక్ష్మి, ప్రత్యేక విద్యావేత్త బి. మధుశేఖర్, భవిత కేంద్రం ఐఈఆర్‌టీ డి. రాజన్న పాల్గొని వివరించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

బాల్కొండలో విద్యార్థులకు ద్విభాషా నిఘంటువుల పంపిణీ

విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాల పెంపునకు పీఎం శ్రీ పథకం ద్వారా కృషి

బాల్కొండ,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 29: బాల్కొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు పీఎం శ్రీ పథకం కింద ద్విభాషా నిఘంటువులను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి విద్యార్థులకు ఈ నిఘంటువులను అందజేశారు.విద్యార్థుల్లో ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించడం, నూతన పదాలను నేర్చుకునేలా ప్రోత్సహించడం, పదజాలాన్ని విస్తృతం చేయడం,స్వయంగా చదివి అర్థం చేసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల విద్యార్థుల కోసం ఒక్కొక్కటి సుమారు రూ.270 విలువ కలిగిన 333 శంకర్ నారాయణ ద్విభాషా నిఘంటువులను పీఎం శ్రీ పథకం ద్వారా అందజేశారు.ఈ నిఘంటువులు విద్యార్థులకు ఆంగ్ల పదాల అర్థాలను తెలుసుకోవడంలో,ఆంగ్ల భాషపై పట్టు సాధించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్, మండల అభివృద్ధి కార్యాలయ సూపరింటెండెంట్ రమణ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం. ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు

అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి
యాసంగిలో వరి సాగు వద్దని రైతులకు హితవు
మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులకు రూ. 42 కోట్లు కేటాయించామని వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : ఎల్ నినో ప్రభావంతో విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్దంగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే వేసవి సీజన్ ముగిసే వరకు కూడా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి హాబిటేషన్ కు రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా ముందస్తుగానే సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నామని అన్నారు. తీవ్ర వర్షాభావం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్న దృష్ట్యా రబీలో వరి పంటకు సాగు నీరు అందించే పరిస్థితి లేనందున వరి వేయవద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ. ఎస్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరా, పశుగ్రాసం, యాసంగి పంటల సాగు, ఆర్ఓబీ ల నిర్మాణ పనుల పురోగతి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాల పనులు, నిజామాబాద్ కార్పొరేషన్ సహా బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయోగపడుతున్న నిజాంసాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తాగు నీటి అవసరాల కోసమే వినియోగించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకోవాలని కోరారు. ఆరుతడి పంటలకు కూడా అవసరం మేరకే సాగు నీరు వినియోగించుకునేందుకు వీలుగా రైతుల ప్రయోజనాల కోసం అన్ని మండలాలకు సబ్సిడీపై రెయిన్ గన్స్ మంజూరు చేయాలని నిర్ణయించామ న్నారు. ఒక్కో యూనిట్ ధర 24 వేలు ఉండగా, అందులో 8 వేలు చెల్లిస్తే మిగతా మొత్తాన్ని ప్రభుత్వం రాయితీ కింద భరిస్తుందని తెలిపారు. కాగా, మూగజీవాలకు కూడా పశుగ్రాసం కొరత, నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, పశుగ్రాసం విత్తనాలు సబ్సిడీపై అందించాలని అధికారులకు సూచించారు. జలాశయాల లో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అవసరమైన చోట పైప్ లైన్ల మరమ్మతులు చేపట్టి లీకేజీలు లేకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాకు ఉపయోగపడు తున్న చెరువులను పూర్తి స్థాయి నీటి నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తగా బోర్లు తవ్వించకుం డా, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో కొనసాగుతున్న మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని సూచించారు. అవసరమైతే కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. యంచ వద్ద గల న్యాల్కల్ పంప్ హౌజ్ ద్వారా నిర్దేశిత గ్రామాలకు రక్షిత మంచి నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చుక్క నీరు వృధా కాకూడదని, అదే సమయంలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రక్షిత నీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

ఆర్.ఓ.బీ ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

మాధవనగర్, అర్సపల్లి ప్రాంతాలలో కొనసాగుతు న్న రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాధవనగర్ ఆర్ఓబీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 13 విడతలలో రూ. 42 కోట్ల నిధులు కేటాయించిందని వివరించారు. అర్సపల్లి ఆర్ఓబీ కి కూడా రూ. 11 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. అయినప్పటికీ కొంత మంది నాయకులు అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల సౌకర్యార్థం ఆర్ఓబీ ల నిర్మాణాలను నాలుగైదు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు గడువు విధించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ అధికారులు ప్రవీణ్, అరవింద్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు స్వప్న, రాకేష్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేపడుతున్న రిసోనెన్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ జిల్లాలో అసలు ఎలాంటి అనుమతులు లేకుండా 2027-28 విద్యా సంవత్సరానికై జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తున్నటువంటి రిసోనెన్స్ యాజమాన్యం కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు టిఎస్ఏ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జ్వాల మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ ప్రక్రియ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ విద్యా సంవత్సరం పూర్తికాకుండా వచ్చే విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాల అడ్మిషన్స్ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలకు అదే విధంగా ప్రైవేటు కళాశాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు అసలు విద్యాశాఖ నుంచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంత విచ్చల విడిగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఆ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ నుంచి గుర్తింపు వచ్చిన తర్వాతనే అడ్మిషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ని కలుస్తామని అవసరమైతే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు వెళ్లి ఆ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

31న జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 31న (శనివారం) ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో విచ్చేయాలని కోరారు.

ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

38,40వ డివిజన్లలో భూమిపూజ చేసిన నగర మేయర్ కూరగాయల ఉమారాణి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) : నగర అభివృద్ధిలో భాగంగా కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్‌కు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం 38వ డివిజన్‌లో సీసీ డ్రెయిన్, కల్వర్టు నిర్మాణ పనులకు, 40వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, స్థానిక కార్పొరేటర్ ప్రవీణ్ యాదవ్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు శివచరణ్, భక్తవత్సలం, వాహిద్, స్థానిక ప్రజలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి --

. వ్యవసాయ అధికారి సిద్ది రమేశ్వర్.

రెంజల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్. 29 రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భూమారెడ్డి, గ్రామస్తులు కార్తీక్ యాదవ్, ఫెరోజ్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా యూత్ కాంగ్రెస్ నిలుస్తుంది. - తూంపల్లి మహేందర్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

నిజామాబాదు, రూరల్, ప్రజా జ్యోతి ఇందలవాయి మండల కేంద్రంలో రోజు నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ ఇందాల్వాయి మండలంలో మండల యూత్ అధ్యక్షులు దామ సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నిజామాబాదు రూరల్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్ అలాగే విశిష్ట అతిథి మండల అధ్యక్షులు చింతల కిషన్ గపాల్గొనడం జరిగింది. మన తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వ రథసారథి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆదేశాల అనుసారం నిజామాబాద్ రూరల్ లో స్థానిక శాసనసభ్యులు భూపతి రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిజామాబాద్ రూరల్ లోని ప్రతి ఇంటికి చేరువేయడానికి యువ నాయకత్వం కట్టుబడి పని చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు దినాకర్, కాల్పోల్ వంశీ, దినిష్ అలాగే వివిధ గ్రామల అధ్యక్షులు రవి, శ్రీరామ్,కుమారస్వామి, దేవేందర్,చంద్రప్రకాష్, హరీష్,సాయి, వంశీ, సంజీవ్, చంద్రప్రకాష్ రెడ్డి, ఆకాష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదాన కార్యక్రమం

సిరికొండ, ప్రజా జ్యోతి నిజామాబాద్ పట్టణం కేంద్రంలోని పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సీపీ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో దర్పల్లి సర్కిల్ కు చెందిన 25 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్పల్లి సీఐ రామన్, దర్పల్లి ఎస్సై సందీప్ , సిరికొండ ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు. సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం మీరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుంది రక్త దానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి అని ఆయన తెలిపారు

సంగీత పోటీల్లో సరికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి

సిరికొండ, ప్రజా జ్యోతి నిజామాబాదు జిల్లా పాఠశాలవిద్యాశాఖ ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థుల కోసం 2026 అక్టోబర్ 29న నిజామాబాద్ జిల్లా బాలభవన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్--2026 పోటీల్లో సిరికొండ పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని తోకల విష్ణుజ మ్యూజిక్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్ గ్రామానికి చెందిన లత-భోజన్న దంపతుల కుమార్తె తోకల విష్ణుజ జిల్లా స్థాయి పోటీల్లో తన సంగీత ప్రతిభను చాటుకొని మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. తన ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపికై పాఠశాలకే కాకుండా గ్రామానికి కూడా మంచి పేరు తీసుకొచ్చింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి విద్యార్థిని విష్ణుజను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి కళలు, సంగీతం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యతో పాటు కళారంగాల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని,జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని సాధించిన ఈ విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో కూడా విష్ణుజ ప్రతిభను చాటుకొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఖోఖో పోటీల్లో శ్రీ సరస్వతీ విద్యామందిర్ విద్యార్థిని ప్రతిభ

జోనల్ స్థాయికి ఓ. అనూహ్య ఎంపిక

కామారెడ్డి, రూరల్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఓ. అనూహ్య ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికైంది. గురువారం చిన్న మల్లారెడ్డిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి అండర్-14 బాలికల ఖోఖో పోటీల్లో ఆమె తన ప్రతిభను చాటుకుని జోనల్ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణం మాట్లాడుతూ, విద్యార్థిని ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. జోనల్ స్థాయికి ఎంపికైన అనూహ్యను పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఆచార్య బృందం, పీఈటీ బృందం అభినందించారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రకృతి వ్యవసయం యువ రైతుకు జాతీయ స్థాయి గుర్తింపు

గర్గుల్ యువరైతు మొగుళ్ల పాప గౌడ్‌కు 'కిషన్ మహారాజ్ అవార్డు--2026'

దేశీయ వరి రకాలు, కూరగాయలు,

విత్తనాల సాగులో ప్రతిభకు పురస్కారం..

తల్లిదండ్రులు, బాబాయికి అంకితం

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, దేశీయ విత్తనాల పరిరక్షణకు కృషి చేస్తున్న కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన యువరైతు మొగుళ్ల పాప గౌడ్‌కు అరుదైన గుర్తింపు లభించింది. ప్రకృతి వ్యవసాయంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ, దేశీయ వరి రకాలు, కూరగాయలు, వివిధ రకాల విత్తనాలను సాగు చేస్తున్న ఆయనకు 'కిషన్ మహారాజ్ అవార్డు--2026' లభించింది. యువ వయసులోనే వ్యవసాయ రంగంలో తన ప్రతిభను చాటుకున్న పాప గౌడ్‌కు ఈ పురస్కారం దక్కడం గర్గుల్ గ్రామంతో పాటు కామారెడ్డి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

ప్రకృతి వ్యవసాయమే లక్ష్యంగా..

ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు, ప్రకృతి అనుకూల సాగు విధానాలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో పాప గౌడ్ దేశీయ వరి రకాలు, కూరగాయలు, విత్తనాల సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. దేశీయ విత్తనాల సాగు, వాటి ప్రాధాన్యాన్ని చాటే దిశగా ఆయన చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. హైదరాబాద్‌లో 50 మంది ఆదర్శ రైతులకు పురస్కారాలు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 50 మంది ఆదర్శ రైతులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్గుల్ గ్రామానికి చెందిన యువరైతు మొగుళ్ల పాప గౌడ్ కూడా 'కిషన్ మహారాజ్ అవార్డు--2026' అందుకున్నారు. వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తున్న రైతులను గుర్తించి సత్కరించే కార్యక్రమంలో తనకు అవార్డు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

కుటుంబ సభ్యులకు అవార్డు అంకితం

తనకు లభించిన ఈ పురస్కారాన్ని తల్లిదండ్రులతో పాటు తన బాబాయికి అంకితం చేస్తున్నట్లు పాప గౌడ్ తెలిపారు. తన ఎదుగుదలకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారం ఎంతో తోడ్పడ్డాయని పేర్కొన్నారు. వారి ప్రోత్సాహంతోనే వ్యవసాయ రంగంలో ముందుకు సాగుతూ ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తితో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. యువరైతుగా ప్రకృతి వ్యవసాయంలో గుర్తింపు పొందిన మొగుళ్ల పాప గౌడ్‌కు అవార్డు లభించడంతో గర్గుల్ గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది. యువత వ్యవసాయ రంగం వైపు ఆకర్షితులయ్యేలా ఇలాంటి పురస్కారాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నడిపల్లిలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

రూ. 92 లక్షలతో రెండు కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

150 లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

నిజామాబాదు రూరల్ ప్రజా జ్యోతిగ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు.డిచ్‌పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిపై రూ. 92 లక్షల వ్యయంతో రెండు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి లైటింగ్‌ను ప్రారంభించారు.

లైటింగ్ ప్రారంభమైన వెంటనే ప్రధాన రహదారి వెంబడి ఏర్పాటు చేసిన 150 సెంట్రల్ లైట్లు ఒక్కసారిగా వెలిగి విద్యుత్ కాంతులను విరజిమ్మాయి. దీంతో నడిపల్లి ప్రధాన రహదారి వెలుగులతో నిండిపోయింది. రాత్రి వేళల్లో రహదారిపై ప్రయాణించే వాహనదారులకు, గ్రామ ప్రజలకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు రాకపోకలకు మరింత సౌకర్యవంతంగా ఉండనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ప్రధాన రహదారి వెంబడి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల ద్వారా గ్రామాల్లో మెరుగైన వసతులు కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నడిపల్లి ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

పోలీసుల లాఠీలకు భయపడొద్దు

నవంబర్ 1న ఇండీ కూటమి తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దామని రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ఇదో అద్భుతమైన మార్చ్ కాబోతుందని అన్నారు. ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాదని, ఈ దేశ ఆత్మ కోసం చేస్తున్న ప్రదర్శనగా రాహుల్ గాంధీ అభివర్ణించారు.

"చలో దిల్లీ రాంలీలా మార్చ్, ఇది ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, ఓటు చోరీని అరికట్టడానికి, రాజ్యాంగాన్ని రక్షించడానికి చేపట్టిన పాదయాత్ర. ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీది కాదు, ఇది భారతదేశ ఆత్మ పాదయాత్ర. నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్‌లతో విసిగిపోయిన ప్రజలందరూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుకునేవారు, రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకునే వారందరూ రావాలి. పోలీసులు, లాఠీల గురించి భయపడకండి. కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదు. మాతో కవాతు చేయండి. రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించడానికి మనం కలిసి నడుద్దాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది దేశం కోసం జరుగుతున్న యాత్ర, ఇది మీ యాత్ర. మీరందరూ రండి మనమందరం కలిసి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని

కాపాడుకుందాం. భారతదేశంపై దాడి జరుగుతోందని, భావ వ్యక్తీకరణపై, ఆలోచనలపై, దాడి జరుగుతోందని మీరు భావిస్తే రాజకీయలతో సంబంధం లేకుండా వచ్చి మాతో చేరండి. ఇది ఒక అద్భుతమైన యాత్ర కానుంది. ఇది మన దేశ ఆత్మను కాపాడేందుకు జరుగుతున్న యాత్ర."

ఖర్గే నివాసంలో ఇండీ కూటమి నేతల మీటింగ్

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ఇండీ' కూటమికి చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. ఖర్గేతో పాటు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్?, గౌరవ్ గొగోయ్? సహా ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు. శుక్రవారం జరగబోయే 'మాక్ పార్లమెంట్'తో పాటు ర్యాలీ ఏర్పాట్లపై చర్చించారు. మాక్? పార్లమెంట్?లో ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్‌పై ప్రతీకాత్మకంగా 'అభిశంసన' ప్రక్రియను చేపట్టాలని వారు భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంటరీ కార్యకలాపాల తరహాలో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం ప్రక్రియ ఒక పార్లమెంటు సమావేశంలా ఉంటుందని, ఇందులో అధికార, ప్రతిపక్షాలు ఉంటాయని పార్టీ వర్గాలు చెప్పాయి. సుమారు 40 మంది వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ 'మాక్ పార్లమెంట్' తర్వాత నవంబర్ 1న భారీ బహిరంగ సభ (ర్యాలీ) జరగనుంది.

అనేది దేశంలోని మెజారిటీ వర్గాల ప్రజల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును లాక్కోవడానికి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా పన్నిన ఒక 'కుట్ర' అని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ కుట్రను ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అమలు చేశారని విమర్శించింది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్ పదవి నుంచి వైదొలగాలని, ూ×=ను నిలిపివేయాలని, ఈసీఐనెట్ పోర్టల్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్? వేదికగా తెలిపారు. ఎస్ఐఆర్ పూర్తయిన లేదా కొనసాగుతున్న కనీసం ఆరు రాష్ట్రాల్లో, ఇప్పటివరకు గుర్తించిన అనుమానిత విదేశీయుల సంఖ్య సుమారుగా 1,600 మంది ఓటర్లతో పోలిస్తే చాలా తక్కువ అంటూ పేర్కొన్న మీడియా నివేదికను పోస్ట్ చేశారు.

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం..

'అర్నబ్' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం ఇంకా కోలుకోకముందే మరో ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రం వైపు కదిలే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన తాజా సమాచారం ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది. ఆ తర్వాత మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వాతావరణ వ్యవస్థ మరింత బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే 'అర్నబ్' తుపాను కారణంగా పంట నష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోస్తా జిల్లాల ప్రజలను ఈ కొత్త హెచ్చరిక మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో దీని తీవ్రత, కదలికలపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

క్యాసంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు మార్కింగ్

అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో ముందడుగు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా గురువారం లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో ముగ్గు వేసి మార్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఇళ్ల నిర్మాణానికి సంబంధించి స్థలాలను గుర్తించి ముగ్గు మార్కులు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి చంద్రకళ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటూ, ఇళ్ల నిర్మాణ ప్రక్రియ సజావుగా సాగేందుకు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు నిర్మించుకోవాలనే పేద కుటుంబాల చిరకాల స్వప్నం నెరవేరుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముగ్గు మార్కింగ్‌తో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన తదుపరి పనులకు మార్గం సుగమమవుతుందని భావిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, కార్యదర్శి చంద్రకళ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

డిజిటల్ మోసాలు పెరుగుతున్న వేళ సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. డిజిటల్ మోసాల బాధితులకు నష్ట పరిహారం చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీగా చేయాలని చెప్పింది. ఒకవేళ బ్యాంక్? తగిన శ్రద్ధ వహించడంలో విఫలమవడం వల్లే మోసం జరిగినట్లు రుజువైతే, డిజిటల్ అరెస్టుల వంటి నేరాల బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్నైనా నష్టపరిహారంగా అందించాలని ఆదేశించింది. బాధితులకు తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదిత నియంత్రణ చట్రం తప్పనిసరిగా నిబంధనలు కల్పించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ కుంభకోణం అంశంపై సుమోటోగా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్? సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. డిసెంబర్ 31 నాటికి అమల్లోకి రానున్న ఆర్‌బీఐ కేవైసీ సవరణ ఆదేశాలను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రతిపాదిత మార్గదర్శకాల పరిధిలోకి వచ్చే ఆర్థిక సంస్థల వివరాలను, బాధితులకు నష్టపరిహారం అందించడానికి పరిశీలిస్తున్న చర్యలను తెలియజేయాలని ధర్మాసనం ఆర్‌బీఐని కోరింది. మోసపోతున్న వినియోగదారుల అసాధారణ లావాదేవీల గురించి సమీపంలోని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయడం బ్యాంకుల విధి అని తెలిపింది. ఖాతాదారుని నిర్ధరిత లావాదేవీల సరళికి భిన్నంగా ఉండే అసాధారణ లావా దేవీలను తాత్కాలికంగా నిలిపివేయడం, అనుమానాస్పద కార్యకలాపాలపై ఆటోమేటెడ్ రిపోర్టింగ్, లావాదేవీల ప్రామాణికతను నిర్ధరించడానికి భౌతిక ధ్రువీకరణ వంటి తప్పనిసరి నివారణ చర్యల అవసరాన్ని గుర్తు చేసింది. విచారణ సందర్భంగా కేంద్రం, ఇతర అధికారుల తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, గత ఏడాదితో పోలిస్తే నమోదైన డిజిటల్ అరెస్టు కేసులు సుమారు 50 శాతం తగ్గాయని కోర్టుకు తెలిపారు. కోర్టు జోక్యం, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల సమన్వయ చర్యలు, ప్రజా అవగాహన ప్రచారాల వల్లే ఈ తగ్గుదల సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

'విద్యావంతులు డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారు'

మరోవైపు విద్యావంతులైన పౌరులు కూడా ఇలాంటి డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారంటూ సుప్రీం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజా చైతన్య కార్యక్రమాలు, వార్తా కథనాలు, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రజలు ఇంకా మోసపోతుండటం పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "మేము ఆశ్చర్యపోతున్న విషయం ఏమిటంటే ప్రజలకు ఇంకా ఎందుకు అర్థం కావడం లేదు? బాధితులకు ఏమైంది? ఈ బాధితులు ఇలా ఎలా చిక్కుల్లో పడుతున్నారు? వారికి ఈ ప్రాథమిక విషయం అర్థం కావడం లేదా? మొబైల్‌లో అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మీడియాలో దీని గురించి అంతగా ప్రచారం జరుగుతోంది కదా! ఒక ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ మొబైల్ ఫోన్ ద్వారానే అరెస్టు చేస్తున్నారని ఎవరైనా ఎలా నమ్మగలరా?" అని అసహనం వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులను అరికట్టడానికి చాలా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ సమస్య నిరంతరాయంగా కొనసాగుతోందని తనకు పదేపదే సమాచారం అందుతోందని ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది ఎన్.ఎస్. నాప్పినై కోర్టుకు చెప్పారు. గత వారం ఇలాంటి ఘటనతో ఒక మహిళ రూ. 2.5 కోట్లు కోల్పోయిందని ఆమె కోర్టుకు తెలిపారు. "ఈ ప్రాథమిక విషయం వారికి అర్థం కావడం లేదా? మొబైల్ ద్వారా అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మొబైల్‌ను గోడకు కొడితే అరెస్టు ఆగిపోతుంది. ప్రజలలో ఏదో లోపం ఉంది. అందులో ఏముందో దేవుడికే తెలియాలి. మిమ్మల్ని మీరే బాధితులుగా చేసుకుంటున్నారు. చదువుకున్న వారందరూ మోసపోతుండటం మాకు నిరాశ కలిగిస్తోంది. మీరే డిజిటల్ పద్ధతిలో అరెస్టు అయితే తర్వాతి తరానికి ఏమి అందిస్తారు? డిజిటల్ అరెస్ట్?పై ఏమైనా ఉత్తర్వులు ఉన్నాయేమో తెలుసుకోవడానికి ప్రజలు కోర్టు వెబ్‌సైట్‌కు కూడా వెళ్లవచ్చు." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

భారత్‌కు ఎల్‌నినో రూపంలో మరో వాతావరణ ముప్పు పొంచి ఉందా? రాబోయే నెలల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు ప్రాణనష్టాన్ని పెంచే ప్రమాదం ఉందని తాజా పరిశోధన ఆధారిత అంచనాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' రూపొందించిన కొత్త ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి వరకు భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 55 వేల మరణాలు సంభవించే అవకాశం ఉంది. వీటిలో ఎక్కువ భాగం మార్చిలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని అంచనా. ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో వేడికి సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఇది కచ్చితంగా చెప్పడం లేదు. ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) కూడా ఈ ఏడాది ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబర్‌లో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా. కొత్త ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల

పేద ప్రజలకు మరిన్ని సరుకులు

హైదరాబాద్ : కరవు పరిస్థితులు తలెత్తవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం రేషన్ కార్డులపై పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో పాటు కందిపప్పు, గోధుమపిండి, పామాయిల్, చక్కెర, చింతపండు, కారంపొడి వంటి మరిన్ని సరుకులను అందించే ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తోంది. ఈ ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల అవసరాలు, సరుకుల సేకరణకు ఏర్పాట్లు, ఎంత పరిమాణంలో ఇవ్వాలి? ఎంతకాలం కొనసాగించాలి? బడ్జెట్‌పై పడే భారం వంటి అంశాలను అంచనా వేయాలని సూచించారు. ఆర్థిక, లాజిస్టిక్స్ పరమైన అంశాలు కొలిక్కి వస్తే, వచ్చే సంక్రాంతి నాటికి ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 1.06 కోట్ల ఆహార భద్రత కార్డులపై సుమారు 3.42 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి నెలకు తలసరి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నారు. ఇందుకు నెలకు 2.18 లక్షల టన్నుల బియ్యం అవసరం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 14 నెలలకు సరిపడా ఆహార ధాన్యాల బఫర్ స్టాక్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం గోదాముల్లో 9.64 లక్షల టన్నుల బియ్యం నిల్వ ఉండగా, కస్టమ్ మిల్లింగ్ రైస్, ఇతర మార్గాల ద్వారా మరో 18.39 లక్షల టన్నులు సమకూరనున్నాయి. ఈ నిల్వలు 2027 సెప్టెంబర్ వరకు సరిపోతాయని అధికారులు భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో రేషన్ షాపుల ద్వారా పలు రకాల నిత్యావసరాలను అందించేవారు. 2023లో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే తరహాలో పంపిణీని విస్తరిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ దిశగానే ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదల నుంచి ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ పథకాన్ని రూపొందిస్తున్నారు. అధికారులు ఇచ్చే నివేదిక ఆధారంగా ఏయే సరుకులు ఎంత పరిమాణంలో ఇవ్వాలనే దానిపై కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుంది.

వడ్లకు రికార్డ్ ధర.. జై శ్రీరామ్ రికార్డ్

తెలంగాణ రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ సిరుల పంట పండిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో వరి ధాన్యానికి ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో ధర లభిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 'జై శ్రీరామ్' రకం వడ్లు ఏకంగా క్వింటాలుకు రూ. 5,016 పలికి ఆల్ టైమ్ రికార్డు సృష్టించాయి. రాష్ట్రవ్యాప్తంగా నల్గొండ, కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లాల్లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 3,000 నుంచి రూ. 3,500 వరకు ధర లభిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు గతేడాదితో పోలిస్తే సుమారు 14 శాతం తగ్గడం, ఎల్ నినో ప్రభావం వంటి కారణాలతో దిగుబడిపై అంచనాలు మారాయి. ఇదే సమయంలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రైవేట్ వ్యాపారులు, రైస్ మిల్లర్ల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది. కొందరు వ్యాపారులు రైతులకు అడ్వాన్సులు ఇచ్చి మరీ పంటను కొనుగోలు చేస్తుండటంతో బహిరంగ మార్కెట్‌లో పోటీ పెరిగింది. ఫలితంగా, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రభుత్వం ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,461 మద్దతు ధర ప్రకటించగా, ఎంపిక చేసిన 7 సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తోంది. దీంతో ప్రభుత్వానికి అమ్మితే రైతుకు గరిష్ఠంగా రూ. 2,961 లభిస్తుంది. అయితే, బహిరంగ మార్కెట్‌లో రూ. 3,500 ధర పలుకుతుండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపు చూడటం లేదు. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థ (ఖఆూ) కోసం సన్న బియ్యాన్ని సేకరించాలనుకుంటున్న ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. మరోవైపు, ఈ ధరల పెరుగుదల ప్రభావం సామాన్య వినియోగదారులపై పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో సన్న రకం బియ్యం కిలో ధర రూ. 90 నుంచి రూ. 100కి చేరింది."వరికి ఒక్కసారిగా ఇంత ధర పెరుగుతుందని అనుకోలేదు. పెరిగిన ధరలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది" అని ఓ రైతు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, సన్న రకం బియ్యం ధరల పెరుగుదలకు ఎల్ నినో ప్రభావమే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను సన్న రకం వరి సాగును ప్రోత్సహించినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఇప్పుడు దాని ప్రయోజనం రైతులకు అందుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 'జై శ్రీరామ్' రకంతో పాటు, ఆర్ఎన్ఆర్ వంటి ఇతర సన్న రకాలకు కూడా క్వింటాలుకు రూ. 4,300 వరకు ధర పలుకుతోంది. రాబోయే నవంబర్, డిసెంబర్ నెలల్లో పంట కోతలు పూర్తిస్థాయికి చేరిన తర్వాత ధరల తీరు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

ఈఎస్ఐ హౌస్ కీపింగ్‌లో ఏం జరుగుతోంది?

హైదరాబాద్ : తెలంగాణలోని ఈఎస్ఐ ఆస్పత్రులు, డిస్పెన్సరీల్లో హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సేవల ఖర్చు భారీగా పెరిగింది. ఈ సేవలకు చెల్లించే చార్జీలను ఇన్సూరెన్స్ మెడి కల్ సర్వీసెస్ (ఐఎంఎస్) అధికారులు భారీగా పెంచడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2024లో చదరపు అడుగుకు రూ.10గా ఉన్న చార్జీని 2025లో రూ.25కు, తాజాగా రూ.49.50కు పెంచారు. కొన్ని చోట్ల అంతకంటే ఎక్కువ చెల్లింపులకు అనుమతులు ఇచ్చినట్లు సమాచారం. దీంతో గతేడాదితో పోలిస్తే 2026లో ఈ సేవలపై దాదాపు రూ.50 కోట్ల అదనపు భారం పడుతోంది. టెండర్లు నిర్వహించకుండా నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు అప్పగించడంపై కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అద్దె కంటే తొమ్మిది రెట్లు ఎక్కువ ఖర్చు ఖైరతాబాద్‌లో 3,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ అద్దె భవనంలో కొనసాగుతోంది. చదరపు అడుగుకు రూ.15 చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ చదరపు అడుగుకు రూ.10 అద్దె చెల్లించాలని నిర్ణయించినప్పటికీ, భవనాల లభ్యత, డిమాండ్‌ను బట్టి యజమానితో చర్చించి అద్దెను ఖరారు చేశారు. దీంతో ప్రభుత్వం నెలకు దాదాపు రూ.45,900 చెల్లిస్తోంది. కేన్సర్ చికిత్సలో కొత్త ప్రయోగాలు అయితే, ఇదే భవనంలో హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సేవల కోసం నెలకు దాదాపు రూ.4.15 లక్షలు ఖర్చు చేస్తుండటం గమనార్హం. భవనం అద్దెతో పోలిస్తే ఈ వ్యయం తొమ్మిది రెట్లు ఎక్కువ. హౌస్ కీపింగ్‌కు చదరపు అడుగుకు రూ.70.49, సెక్యూరిటీ సేవలకు రూ.65.17 చొప్పున చెల్లిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఇతర డిస్పెన్సరీల్లోనూ ఇదే తరహాలో అధిక వ్యయం చేస్తున్నట్లు ఐఎంఎస్ లెక్కలు సూచిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు ప్రాంతీయ ఈఎస్ఐ ఆస్పత్రులు, రెండు డయాగ్నొస్టిక్ కేంద్రాలు, 71 డిస్పెన్సరీలు ఉన్నాయి. వీటిలో 53 డిస్పెన్సరీలు హైదరాబాద్ రీజియన్ పరిధిలో, 18 వరంగల్ రీజియన్ పరిధిలో ఉన్నాయి. రాష్ట్రంలో 21 లక్షల మంది ఈఎస్ఐ చందాదారులు ఉండగా, వారి కుటుంబసభ్యులతో కలిపి 90 లక్షల నుంచి కోటి మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారు చార్జీలు పెరిగినా ఉద్యోగులకు అందని ప్రయోజనం ఈఎస్ఐ ఆస్పత్రులు, డిస్పెన్సరీల్లో హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సేవల బాధ్యతలను ఐఎంఎస్ డైరెక్టరేట్ పర్యవేక్షిస్తోంది. కాంట్రాక్టర్ల ఎంపిక, ధరల నిర్ణయం, బిల్లుల చెల్లింపులు ఈ విభాగం పరిధిలోనే జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,78,455 చదరపు అడుగుల విస్తీర్ణానికి ఈ సేవలు అందించాల్సి ఉంది. హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సేవల చార్జీని చదరపు అడుగుకు రూ.49.50కు పెంచుతూ ఐఎంఎస్ డైరెక్టర్ ఈ నెల 15న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ధరలకు జీఎస్టీ అదనం. 2028 జనవరి నుంచి డిసెంబర్ వరకు ఈ ధరలు అమల్లో ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే, కొన్ని ప్రాంతాల్లో హౌస్ కీపింగ్‌కు చదరపు అడుగుకు రూ.70.15 వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. ఖైరతాబాద్‌లో ఈ మొత్తం రూ.70.49గా ఉంది 2020 నుంచి చదరపు అడుగుకు రూ.10 చొప్పునే చెల్లిస్తున్నారంటూ సీఎం ప్రజావాణికి పలువురు వినతులు సమర్పించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సంస్థలు చార్జీలు పెంచాలని కోరడంతో 2025 మేలో చదరపు అడుగుకు రూ.25 చెల్లించేలా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. తాజాగా ఈ మొత్తాన్ని రూ.49.50కు పెంచారు. కొన్ని చోట్ల అంతకంటే ఎక్కువ చెల్లించేందుకు కూడా అనుమతులు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, చార్జీలు పెరిగినా ఉద్యోగులకు పెద్దగా ప్రయోజనం కలగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాలాచోట్ల హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సిబ్బందికి నెలకు రూ.12 వేల నుంచి రూ.15 వేల మధ్యే వేతనాలు చెల్లిస్తున్నారు. చార్జీల పెంపుతో ఉద్యోగులకు కనీసం రూ.35 వేలకు పైగా వేతనం అందాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రయోజనం కాంట్రాక్టర్లకే దక్కుతోందనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు, ఉద్యోగులకు సంబంధించిన ఈఎస్ఐ, ఈపీఎఫ్ నిధులు నెలల తరబడి జమ కావడం లేదని సమాచారం. ఈ సమస్యపై నాచారం ప్రాంతీయ ఆస్పత్రిలో ఉద్యోగులు గత వారం మూడు వారాల పాటు నిరసనలు, ఆందోళనలు చేపట్టినట్లు కథనంలో పేర్కొన్నారు. నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టుల అప్పగింత ప్రభుత్వ శాఖల్లో రూ.5 లక్షలు దాటిన పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లను ఎంపిక చేయాల్సి ఉంటుందని కథనం పేర్కొంది. అయితే, ఐఎంఎస్‌లో కోట్ల రూపాయల విలువైన హౌస్ కీపింగ్, సెక్యూరిటీ పనులను టెండర్లు లేకుండానే నామినేషన్ పద్ధతిలో కొన్ని సంస్థలకు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. చార్జీల పెంపు, కాంట్రాక్టర్ల ఎంపిక, బిల్లుల చెల్లింపుల వెనుక ముడుపుల వ్యవహారం ఉందంటూ కార్మిక వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఐఎంఎస్ డైరెక్టరేట్‌లోని ఓ జాయింట్ డైరెక్టర్ ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. 2024లో ఈ సేవల కోసం రూ.10.50 కోట్లు ఖర్చు చేయగా, గతేడాది రూ.26.35 కోట్లు వ్యయమైంది. 2028 ఆర్థిక సంవత్సరానికి ఈ ఖర్చు రూ.78.5 కోట్లకు పైగా చేరినట్లు కథనంలో పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి దాదాపు రూ.50 కోట్ల అదనపు వ్యయం నమోదవడంపై కార్మికులు, ఉద్యోగులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. చార్జీల పెంపు, టెండర్లు లేకుండా కాంట్రాక్టుల అప్పగింతపై కొందరు ఇప్పటికే కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.

మహాపాదయాత్రపై బిగ్ ప్లాన్

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టేందుకు బిజెపి భారీ వ్యూహంతో ముందుకు వచ్చింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకాన్ని అడ్డుకోండి అనే శక్తివంతమైన నినాదంతో నవంబర్ 2న ట్యాంక్‌బండ్ వేదికగా బిజెపి మహా పాదయాత్రను చేపట్టనుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్వయంగా ఈ పాదయాత్రలో పాల్గొని తెలంగాణ రణక్షేత్రంలో బిజెపి శ్రేణులకు దిశానిర్దేశం చేయనుండటంతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా హడావుడి ప్రారంభమయింది. కాంగ్రెస్ ఓట్ చోరీ డ్రామాకు అమిత్ షా కౌంటర్ ఇచ్చేందుకు ఈ పాదయాత్ర చేపట్టారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ ఆరోపణలతో నిర్వహించనున్న ర్యాలీకి సరిగ్గా మరుసటి రోజే హైదరాబాద్ వేదికగా అమిత్ షా ఈ పాదయాత్రలో పాల్గొనడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం. మరణించినవారు, చిరునామాలు మారినవారి వివరాల సవరణను కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని, ప్రజల్లోకి నేరుగా వెళ్లి నిజాలను వివరించేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి స్వయంగా రంగానికి దిగుతున్నారు. ఈ మహా పాదయాత్ర కేవలం ఓటర్ల జాబితా వివాదానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలో రోజురోజుకూ దిగజారుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యాలను నిలదీసేలా బిజెపి రూపకల్పన చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 300కు పైగా మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనడం, రాజధాని హైదరాబాద్‌లోనే రోజుకు వేలాది వాటర్ ట్యాంకర్ల కోసం ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకోని రేవంత్ సర్కార్ తీరును బిజెపి ఎండగట్టనుంది. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాంగ్రెస్ నేతలు ఢిల్లీ పర్యటనలతో కాలక్షేపం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఘాటుగా విమర్శించారు. ట్యాంక్‌బండ్ నుంచి ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి బిజెపి గట్టి హెచ్చరికలు జారీ చేయనుంది. అమిత్ షా రాకతో బిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిస్తుండగా,అధికార కాంగ్రెస్ దీనిపై ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

నిరుద్యోగ యువతకు బీఎంఆర్ ఫౌండేషన్ అండ..

250 మంది ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

వికారాబాద్ ల్లా తాండూరులో నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తోంది బీఎంఆర్ ఫౌండేషన్. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న సుమారు 250 మంది ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. తాండూరులోని విలియం మూన్ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రాతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగ యువత, పేద కుటుంబాలకు బీఎంఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను అభినందించారు. అభ్యర్థులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆర్థిక పరిస్థితులు భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదని, పట్టుదలతో చదివి పోలీస్ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులకు మెరుగైన శిక్షణ అందించడంతో పాటు, ప్రాథమిక పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఫిజికల్ టెస్టులు, తుది పరీక్షకు కూడా శిక్షణ అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యంతో బీఎంఆర్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

నవంబరు 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఛట్ పూజోత్సవాలు

హైదరాబాద్ ఉత్తర భారతీయులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజోత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసేందుకు జీవో విడుదల చేయడంపై జన్ సేవా సంఘ్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో నవంబరు 13 నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఛట్ పూజోత్సవాలను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బిశ్వదీప్ సింగ్ వెల్లడించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పూజోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్కుతో పాటు మొత్తం 30 ఘాట్‌లలో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబరు 13, 14 తేదీల్లో భక్తులు ఉపవాస దీక్షలు చేపడతారని, 15న సాయంత్రం సూర్యాస్తమయం సమయంలో నీటిలో నిలబడి సూర్యభగవానుడికి పూజలు చేస్తారని వివరించారు. 16న తెల్లవారుజామున 5 గంటల నుంచే సూర్యోదయ పూజలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. సుమారు లక్ష మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ సూర్యభగవానుడిని ఆరాధించడం ఛట్ పూజ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంతో పాటు నేపాల్‌లోనూ ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నవంబరు 15, 16 తేదీలను రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినాలుగా ప్రకటించాలని బిశ్వదీప్ సింగ్ కోరారు.

విజిలెన్స్ అవేర్నెస్ వీక్ పేరిట వాక్

హైదరాబాద్ అవినీతి రహిత సమాజం ఏర్పడినప్పుడే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోమన్ యాదవ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, అవినీతి నిరోధక వారోత్సవాలను పురస్కరించుకొని విజిలెన్స్ అవేర్నెస్ వీక్ పేరిట వాక్ నిర్వహించారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు హైదరాబాద్ సంజీవయ్య పార్క్ నుండి జలవిహార్ వరకు గొడుగులతో వినూత్నంగా వాక్ నిర్వహించారు. సమాజాన్ని అవినీతి అనే జబ్బు పట్టిపీడిస్తుందని ... అవినీతిపై పోరాటం చేయాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. అవినీతి రహిత దేశం కోసం పాటుపడాలని నినాదాలు చేస్తూ వాక్ నిర్వహించారు.

తెలంగాణ మొత్తాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించాలి సీపీఐ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్ ఎల్ నినో పేరుతో కరువు విలయ తాండవం చేస్తోంది . రాజకీయంగా ఒకరిపైనన ఒకరూ బురద జల్లుకోవడం మానేసి దీని నుంచి ఎట్లా బయటపడాలో ఆలోచించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కరువు అనేది ప్రపంచ వ్యాప్తంగా సంభవించింది. కరువును కొన్ని మండలాలకే పరిమితం చేయకూడదు. తెలంగాణ మొత్తాన్ని కరువు రాష్ట్రంగా ప్రకటించాలి. బియ్యం ధర, నీళ్ల ట్యాంకర్ ధరలు ఇప్పుడే పెరిగిపోయాయి. ఎక్కడైనా అక్రమంగా నిల్వ చేస్తే సీపీఐ కరువు దాడులు చేస్తోందని హెచ్చరించారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తుంది . జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసేలా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. కరువు పరిస్థితిని పరిశీలించేందుకు నవంబర్ 3, 4 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తాం. బ్రెజిల్ లో కమ్యూనిస్టులు మళ్లీ గెలిచారు . ప్రపంచ దేశాల్లో కమ్యూనిస్టులు గెలుస్తున్నారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల్లో కాంగ్రెస్ తొండిగా వ్యవహరించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు కోరాయి. సీపీఐ నుంచి కూడా పోటీ చేయాలనే ఆలోచన ఉంది . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ తర్వాత పోటీ చేయాలా వద్దా అనేది తెలుస్తుందని అన్నారు

లక్ష్మీపురంలో రోడ్డు ప్రమాదం..

డివైడర్‌ను ఢీకొని రోడ్డుకు అడ్డంగా పడిపోయిన కర్రల లారీ

తిరువూరు లక్ష్మీపురం గ్రామంలోని వాటర్ ట్యాంక్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న కర్రల లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటనతో రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది.

'కల్ట్' రిలీజ్ ట్రైలర్.. రక్తపాతం, భయంకరమైన హత్యలతో విశ్వక్ సేన్ విశ్వరూపం!

జబర్దస్త్ । టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కల్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. భారతీయ సినిమాలో తొలి స్లాషర్ చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ లభించింది. థియేటర్లలో విడుదలకు కొన్ని గంటల ముందు చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. కత్తిపోట్లు, కోతలు, భయపెట్టే సన్నివేశాలతో నిండిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ట్రైలర్‌లో సినిమా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, ఓ పార్టీలో జరిగే హింసాత్మక ఘటనల గురించి చూపించారు. తాజాగా వచ్చిన రిలీజ్ ట్రైలర్‌లో మాత్రం విశ్వక్ సేన్ పోషించిన డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. గోవాలో స్థానికులు స్థానికేతరులను, ముఖ్యంగా తెలుగు వారిని ఇబ్బందులకు గురిచేయడాన్ని సంకల్ప్ సహించడు. వారిని రక్షించాలనే ఉద్దేశంతో గోవాకు వెళ్లిన అతడి చుట్టూ కథ తిరుగుతుంది. ట్రైలర్ చివర్లో పార్టీలో అతడు సాగించే హత్యాకాండను చూపించారు. యాక్షన్‌తో పాటు స్లాషర్ తరహా సన్నివేశాలు ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ దూకుడు, క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాత్రకు తగ్గట్టుగా ఆయన ఆగ్రహభరితమైన నటన ఆకట్టుకుంటోంది. హింసాత్మక సన్నివేశాలను కూడా ప్రత్యేకమైన శైలిలో, కొంత కార్టూన్ తరహా రూపంలో తెరకెక్కించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ చిత్రంలో మురళీ శర్మ రాజకీయ నాయకుడిగా, శ్రీకాంత్ అయ్యంగార్ సీనియర్ పోలీసు అధికారిగా నటిస్తున్నారు. గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతాన్ని అందించగా, తరుణ్ భాస్కర్ సంభాషణలు రాశారు. విడుదల ట్రైలర్‌లో కనిపిస్తున్న రక్తపాతం, వేగవంతమైన యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మరి 'కల్ట్' ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

అది సీక్వెల్ కాదు, అక్కడితోనే క్లోజ్.. ధనుష్ 'ఓం' సినిమాపై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఓం -- చాప్టర్ 1 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలు సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. 'ఓం' చాప్టర్ 1, చాప్టర్ 2 సినిమాల మధ్య ఎలాంటి సంబంధం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమా టైటిల్‌లో 'చాప్టర్ 1' అని ఉన్నప్పటికీ, ఇది రెండు భాగాలుగా కొనసాగే సీక్వెల్ కాదని, మొదటి భాగంతోనే ఈ కథ పూర్తిగా ముగిసిపోతుందని ఆయన వెల్లడించారు. అలాగే తాము ఈ చిత్రాన్ని కేవలం ఒక భాషలో మాత్రమే కాకుండా, ద్విభాషా చిత్రంగా ప్లాన్ చేయనప్పటికీ.. తమిళ మరియు తెలుగు ప్రేక్షకులు ఇద్దరూ దీన్ని తమ సొంత స్ట్రెట్ సినిమా అనే అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు అత్యంత ప్రత్యేకంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి (ఏఎస్పీ నిత్యా రెడ్డి పాత్రలో) మరియు టాలెంటెడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల ఇద్దరి పాత్రలు వారి ఇప్పటివరకు చేసిన సినిమాలకు, వారి కంఫర్ట్ జోన్‌కు పూర్తిగా భిన్నంగా, అవుట్ అండ్ అవుట్ కొత్తగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, దిగ్గజ నటుడు నసీరుద్దీన్ షా వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వండర్‌బార్ ఫిలింస్ మరియు ఆర్‌టేక్ స్టూడియోస్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

'ఆ సీన్లు నాకూ నచ్చలేదు'.. పెద్ది సినిమాపై జాన్వీ తీవ్ర వ్యాఖ్యలు!

టాలీవుడ్ హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'పెద్ది'. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన జాన్వీ కపూర్ పాత్రపై గతంలో పలు విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సినిమాలో మహిళలను చూపించిన తీరుపై సోషల్ మీడియాలో చర్చ నడిచింది. ఈ నేపథ్యంలో జాన్వీ కపూర్ ఈ వివాదంపై స్పందించారు. తాజాగా 'కాఫీ విత్ కరణ్' షోలో మాట్లాడిన ఆమె.. సినిమాలో తన రోల్, మహిళలను చూపించిన విధానంపై వచ్చిన విమర్శలు నిజమేనని ఓపెన్‌గా ఒప్పేసుకున్నారు. 'పెద్ది మూవీ చిత్రీకరణ సమయంలోనే కొన్ని సన్నివేశాల విషయంలో అసౌకర్యంగా అనిపించింది. వాటిపై మరింత గట్టిగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసి ఉండాల్సింది. కొన్ని సన్నివేశాల విషయంలో మరింత బలంగా మాట్లాడాల్సింది. కొన్ని సీన్లు నాకూ నచ్చలేదు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా చూసుకోవడమే నాకున్న ఏకైక మార్గం. దీని గురించి ఇప్పటివరకూ నేను స్పందించకపోవడానికి కారణం ఏంటంటే.. ఆ సినిమా కోసం చాలా మంది కష్టపడ్డారు. అందుకే మౌనంగా ఉన్నాను' అని తెలిపారు. పెద్ది థియేటర్లలో విడుదలైన తర్వాత జాన్వీ పాత్రపై, ముఖ్యంగా కొన్ని సన్నివేశాలపై ప్రేక్షకుల నుంచి అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళలను కొన్ని సీన్లలో చూపించే విధానంపై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విమర్శలపై దర్శకుడు బుచ్చిబాబు సైతం గతంలో స్పందించారు. ఆ తర్వాత వెంటనే స్పందించి వివాదాస్పద సన్నివేశాలను సినిమా నుంచి తొలగించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967